REGD. NO. A. 40 | విడి ప్రతి 0-20 న. పై | శుక్రవారం 11-11-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 45



## అమెరికా అధ్యక్షుడు

9 వ తేది రాత్రి 10–45 వరకు జన లెక్కింపునుబట్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కెన్నడీకి 3,33,39,148 ఓట్లు (ఎలక్టొరల్ ఓట్లు 303–23 రాష్ట్రాలు): రిపబ్లికన్ అభ్యర్థి నిక్సన్‌కు 3,30,16,402 ఓట్లు (ఎలక్టొరల్ ఓట్లు 185–24 రాష్ట్రాలు) వచ్చినవి.

కెన్నడీ విజయానికి యిటు కమ్యూనిస్టు దేశాలు, అటు పశ్చిమరాజ్యాలు; తటస్థ దేశాలు తమ హర్షాన్ని ప్రకటించినవి.



ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూకు జేజేలు!

14 తేదీ శ్రీ నెహ్రూ 72 వ జన్మదినోత్సవం

# పళ్లంరాజుగారిలో నిష్పాక్షికత కొరవడింది!

## కాంగ్రెస్ అధ్యక్షునకు వ్రాసేబదులు ఫ్రంటు నాయకులనుపిలిచి సంప్రతించివుంటే అనుకూలవాతావరణం ఏర్పడివుండేది

★ మా హైదరాబాదు విలేఖరి ★

రాష్ట్ర కాంగ్రెసులోని ఉభయవర్గాల నాయకులతో పళ్ళంరాజుగారు చేస్తామన్న మంతనాలు యివాళ యిక్కడ ప్రారంభం కాలేదు. అల్లూరి సత్యనారాయరాజుగారు ఈ వుదయమే వచ్చారు. ఈ సాయంత్రమే మళ్లీ కర్నూలు వెళ్తున్నారు. నవంబరు 11 వ దాని తిరిగిరారు. బ్రహ్మానందరెడ్డిగారు 12 వ తిరిగివస్తారు. 15 వరకు రాజధానికి రాలేనని పరిస్థితం ఐక్యఫ్రంట్ నాయకత్వం చేపట్టిన ఏ. సి. సుబ్బారెడ్డిగారు చెప్పివెళ్లారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవీబాధ్యత స్వీకరించడానికి పళ్ళంరాజుగారు షరతులు పెడ్తూ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవ



రెడ్డిగారికి వ్రాసిన ఉత్తరానికి సమాధానమింకవరకూ రాలేదు కాబట్టి సంప్రతింపులు ఇప్పుడే ప్రారంభించడానికి అవకాశంలేదని పళ్ళంరాజుగారు చెబుతున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు ఒరిస్సా పర్యటన ముగించుకొని నిన్నమొ ఇవాళో న్యూఢిల్లీ చేరివుంటారు. సమాధానం రేపో ఎల్లుండో పళ్ళంరాజుగారికి చేరవచ్చును. ఈ సమాధానంలో పళ్ళంరాజుగారు కోరిన హామీలతో కాంగ్రెసు అధ్యక్షుడు ఏకీభవించరని వేరేచెప్పనక్కరలేదు. అటువంటి స్థితిలో ఏమవుతుందనేదే ప్రశ్న.

ప్రదేశ్ కాంగ్రెసు సమావేశాన్ని జరిపించి, నూకల నరోత్తమరెడ్డిగారిపైన తామిదివరకే ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చించాలని కోర్తాము, అందుకని రిక్విజిషన్ నోటీసు యిస్తాము అని ఫ్రంట్ నాయకులు చెబుతున్న విషయం కూడా దినపత్రికలు చూసేవారికి తెలుసు. విశ్వాసరాహిత్య తీర్మానం కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి ఇదివరకే పంపించాము. దాని విషయమై పార్లమెంటరీబోర్డు ఆదివరకే చర్చించింది. కాబట్టి ఈసారి కాంగ్రెసు అధ్యక్షుడు పార్లమెంటరీబోర్డును కాని కార్యవర్గాన్నికాని సంప్రతించకుండానే అలాంటి తీర్మాన ప్రతిపాదనకు అనుమతించవచ్చునని కూడా ఫ్రంట్ నాయకులు చెబుతున్నారు.

విశ్వాసరాహిత్య తీర్మానానికి అనుమతి నిరాకరిస్తూ పార్లమెంటరీబోర్డు ఆదివరకే నిశ్చయించింది. కాబట్టి దాన్నిప్పుడు ప్రతిన్యాయం చేయటం సాధ్యమయేపనికాదని అధికారపక్ష నాయకులు చెబుతున్నారు. పైగా పళ్ళంరాజుగారిని అందరూ కావాలని అధ్యక్షులుగా కోరుకుంటున్నప్పుడు వారికి సంపూర్ణస్వేచ్ఛ సహకారం ఇవ్వడం అవసరమని చెబుతున్నారు.

ఇక్కడి వాతావరణం, ఉభయవర్గాల ఎత్తుగడలు చూస్తే ఒక విషయం తోస్తున్నది. ఏవో షరతులు కోరుతూ పళ్ళంరాజుగారు కాంగ్రెసు అధ్యక్షునికి (నిజానికి ఆయన హామీలు ఇచ్చినా వాటిని తీర్చవలసినవారు ఇక్కడి కాంగ్రెసు నాయకులే) ఉత్తరం వ్రాసే బదులు బ్రహ్మానందరెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డిలాంటి వారిని ఆహ్వానించి

—కొరవ 7.వ పేజీలో




స్కినరబ్

చర్మవ్యాధులకు ఎత్తినమందు

పుండ్లు, గాయములు, దురదలు, గజ్జి, తామర, మొటిమలు మొదలగు వానిని శీఘ్రముగా నివారించును.

ఇండియన్ మెడిసిన్ హౌస్.



ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్య ప్రథమ వార్షికోత్సవం

# అధికోత్పత్తి, పారిశుద్ధ్యం, సౌఖ్యమయ జీవితం
# ఈ ఆదర్శాలతో అభ్యుదయసాధనకు శపథం తీసుకోవాలె!

ఆంధ్ర మహాజనులకు నవంబరు 1 వతేది పర్వదినం. ఈరోజు మనకు నూతనశక ప్రాధాన్యం కలిగినరోజు. నాలుగేండ్లక్రితం సరిగ్గా యీనాడే మన చిరకాలవాంఛిత విశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ జరిగింది. అంతటి ప్రాధాన్యం, ఒకవిధంగాచూస్తే అంతకు మించిన ప్రాధాన్యం, కల సంఘటన పంచాయతీ రాజ్యస్థాపన. పరిపాలన వ్యవస్థలో ప్రజా స్వామ్య వికేంద్రీకరణ అమలుజరగడం ప్రారంభమైనదికూడా సరిగ్గా నవంబరు 1వ తేదినే. ఈ వుద్యమంయొక్క ప్రథమ వార్షికోత్సవం నేడు మనం జరుపుకుంటున్నాం.

సరిగ్గా ఏడాదిక్రితం మన ప్రియతమ ప్రధాన మంత్రి షాద్‌నగర్ పంచాయతీ సమితికి ప్రారంభోత్సవంజేసి యీ వుద్యమానికి తన ఆశీస్సులు నందించారు.



పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి పంచాయతీసమితిలో నిర్మాణంలోవున్న ఒక హరిజన కాలనీ

గ్రామీణ ప్రాంతాలలో ప్రజాప్రతినిధులు పరిపాలనా బాధ్యతలు స్వీకరించి, పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల ద్వారా ప్రజావసరాలకు అనుగుణంగా పంచాయతీ రాజ్యసూత్రాలను అమలుపరచడం ప్రారంభించారు. ఈనాడు మనరాష్ట్రంలో 20 జిల్లా పరిషత్తులు, 271 పంచాయతీ సమితులు, 14,386 పంచాయతీలు పనిచేస్తున్నవి. ఈ సంస్థలకు విస్తృత అధికారాలు యివ్వబడి, వనరులు సమకూర్చబడి, పరిపాలనా బాధ్యతలు అప్పగించబడినవి. గత సంవత్సర కాలంలోని అనుభవంద్రుష్ట్యా, యీ నూతన ప్రజాస్వామ్య సంస్థలు, శ్లాఘనీయంగా పని చేశాయని, వాటి కార్యకలాపాలను శ్రద్ధగా గమనిస్తున్న మనందరికీ తెలిసినవిషయమే. పాత వ్యవస్థ, కొత్త వ్యవస్థలమధ్య సంధి కాలంలో అనేక మార్పులు, సవరింపులు జరుపుకోవలసి వుంటుంది. అనుసరించవలసిన పద్ధతులు, బాధ్యతలపంపిణీ, నిధుల వినియోగం మొదలగు విషయాలలో, యీ కాలంలో యీ నూతనసంస్థలకు అనేకసూచనలుచేయడం జరిగింది. ఈ ప్రారంభకాలంలో కూడా యింత గణనీయమైనఅభివృద్ధిని యిది సాధించగలగడం మెచ్చదగినది. తమ సమర్థవంతమైన నాయకత్వాన గ్రామపెద్దలను ప్రోత్సాహపరచి, గ్రామాలలో నూతన నాయకత్వాన్ని అభివృద్ధిచేసి, సమితులు, జిల్లాపరిషత్తులు చక్కగా పనిచేశాయి. ఈ నూతన సంస్థల శ్లాఘనీయమైనకృషి వివరాలను గురించి చెప్పడానికి ప్రస్తుతవ్యాసంలో అవకాశం లేకపోయినా మొత్తంమీదచూస్తే, వ్యక్తిగత కృషిద్వారానైతేనేమి, ఐచ్ఛికంగా సాధించిన సమష్టికృషివల్లనైతేనేమి, అనేక సంవత్సరాలుగా పరిష్కారంలేని ఎన్నోసమస్యలు గ్రామసీమలలో పరిష్కరింపబడినవనే చెప్పాలి. అనేకరంగాలలో చెప్పుకోతగిన అభివృద్ధి సాధించబడింది. ఆహారోత్పత్తి, సేద్యపు నీటివారుదల, మరుగుసౌకర్యాలు, విద్యాభివృద్ధి మొదలగు వివిధరంగాలలో ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేసి పనులు నెరవేర్చుకున్న వుదాహరణలు చాలా వున్నాయి. ఇందులో ముఖ్యవిశేషమేమంటే సమష్టిప్రయోజనంకలిగే పథకాలను ప్రారంభించి పూర్తిచేసుకోవడంలో సామాజికచైతన్యంతో హరిజనులు వుద్యుక్తులై శ్రమకోర్చి

## ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగారి ప్రబోధం

పనులు సాధించుకోవడం. గడచిన ఏడాది పొడుగునా యిటువంటి సత్కృషి చాలా ఎక్కువగా జరిగింది. ప్రజలు తమ ప్రతినిధుల సాయకత్వాన పనిచేసి బ్రహ్మాండమైన ఫలితాలు సాధించుకున్నారు.

అయితే అన్నిబ్లాకులలో అన్నివిషయాలు సవ్యంగానేవున్నాయని అర్థంకాదు. ఆదర్శం అందుకోవడం అంత సులువైన విషయమని భ్రమపడడంకూడా తప్పే. కొంత తక్కువ స్థాయిలో కృషిచేసినవారు తమకంటేబాగా పనిచేసినవారిని ఆదర్శంగా తీసికొని యితోధికంగా కృషిచేయాలి. స్వల్పవ్యవధిమాత్రమే అయినా, గడచిన ఏడాదికాలంలో కలిగిన అనుభవాలదృష్ట్యా, ప్రజలందరూ అభ్యుదయ కృషిలో పోటాపోటీలుపడి యింకా ఎక్కువగా ఫలితాలు సాధించటానికి ప్రయత్నం చేయవలసివుంది.

నేడు మనరాష్ట్రంలో మారుమూల గ్రామాలలోనైనం జరుగుతున్నదేమిటి? ప్రతి గ్రామంలోనూ ఏదోఒక సత్కృషిని ప్రారంభించి పనిచేయటానికి ప్రజలు యీనాడు పూనుకున్నారు. సామాజికశ్రేయస్సును కాంక్షించి, సమష్టిప్రయోజనాల సాధనకై వారు కంకణంకట్టి పనిచేస్తున్నారు. ఈ సమష్టి ప్రయోజనకృషి నినాదం సమస్తప్రజల హృదయాలంత్రీస్వనమై యీనాడు మారు మ్రోగుతున్నది. అన్నివర్గాలకు చెందిన ప్రజలు, యువకులు, వృద్ధులుకూడా యీ



వుద్యమంలో పాల్గొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన నూతనశాఖ్యాయాన్ని [illegible] నేడు ప్రారంభించారు. బహుముఖ ప్రణాళికా కార్యక్రమాలను చేపట్టి నిర్వహించుకుంటున్న మనం యికముందుకూడా దేశశ్రేయోదర్శంతోనూ, [illegible] పూనికతో పనులు సాధించుకోవడం అవసరం. [illegible] కార్యదక్షత [illegible] కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతా యనీ ఆశిద్దాం.

అభివృద్ధికృషిలో వివిధ కార్యక్రమాల ప్రాధాన్యం గురించి ఆలోచించవలస్తుంది. గ్రామాలవిషయం తీసుకుంటే, అక్కడి అవసరాలు [illegible] సౌకర్యాలుకూడా ఎక్కువే. దీనికి ప్రత్యేక శ్రద్ధ అత్యవసరం. ఇతరసౌకర్యాలు కల్పించేకృషిలో అన్నింటికంటే ముఖ్యమైనది ఆహారోత్పత్తి అనేవిషయం విస్మరించకూడదు. ఇది జాతీయప్రాధాన్యం కలిగిన సమస్య. సత్వరం పరిష్కరించుకోవలసిన విషయం. ఏ దేశమైనా దీర్ఘకాలం ఆహారావసరాలకు విదేశాలపై ఆధారపడటం జాతీయప్రతిష్టకు భంగకరం. మూడవప్రణాళికలో ఆహారోత్పత్తి 33 శాతం అభివృద్ధి చేసుకోవాలని మనం నిర్ణయించుకున్నాం. మనలో ధీమా కలిగిన ప్రతివ్యక్తి తనవాలంలో అధికోత్పత్తి సాధనకు పూనుకోకపోతే, యీలక్ష్యాన్ని మనం నెరవేర్చుకోలేము. ప్రతిపంచాయతీ, ప్రతిసమితి, ప్రతివ్యక్తి కనీసం 35 శాతం అధికోత్పత్తి లక్ష్యంగా పెట్టుకుని పనిచేయవలసిన అవసరంవుంది. గ్రామాల ఆహారోత్పత్తి [illegible] చేయవలసిందని సమితులన్నింటికీ సూచనలు చేయటం జరిగింది. వచ్చే ఐదుసంవత్సరాలకాలంలో దేశంలో [illegible] స్వయంపోషకత్వం సాధించుకోటానికి [illegible] పనిచేయవలసిన పంచాయతీరాజ్య ప్రథమవార్షికోత్సవ తరుణంలో [illegible] విషయప్రాధాన్యంగా [illegible] చేస్తున్నాను.

దీనితోడు ప్రతివ్యక్తి స్వయంకృషితో పనిచేయాలి. ఇది ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అవసరం. ప్రజలలో ప్రతిభాయుత [illegible] పెట్టుబడి [illegible] అభివృద్ధి పొందలేదు. [illegible] అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో, తనకాళ్లమీద తానునిలబడి వ్యక్తిత్వాన్ని నిలబెట్టు

—కొంత 10వ పేజీలో




# అణుయుగంలో కం ఏమైపోతుంది?

## ● తర్జనభర్జనలకు గురియైన రస్సెల్ సూచన
## ● మంతనాలెక్కడ? ఎట్లా? ఏస్థాయిలో? ఎందుకు?
## ● అల్జీరియన్లు పాలించే అల్జీరియా_డీగాలే

అణుయుగంలోకం యేమైపోతుందని? వ్యవహారం అంతవరకు రానేవచ్చింది. ఉభయ కక్షులవద్ద పర్యావసానకరమైన వుపకరణము లున్నవి. యుద్ధం వస్తే పృథివి యు లు సంపూర్ణంగా నాశనమవుతారు; ఇంకేమీ మిగలదు. అందువల్ల ఎదటివారు ఏంచేయబోతారనే ప్రశ్నను వదలిపెట్టి, మనవరకుమనం బుద్ధిపూర్వకంగా ఆ ఉపకరణములను విసర్జించితే ఏమవుతుందో చూడండని సుప్రసిద్ధ ఆంగ్ల తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ సూచించెను. దీనిమీద చాల తర్జనభర్జనలు జరిగెను. చివరకు కొంతకాలం కమ్యూనిస్టు ఛత్రఛాయలో మనం వుండవలసివచ్చినా, పర్యావసానంకంటే అది మేలుగదా అని రస్సెల్ నుడివెను. దీనిని ఆక్షేపిస్తూ పెద్ద గందరగోళం బయలుదేరింది.

రస్సెల్ మహాశయునికిప్పుడు 88 ఏండ్లు. ఈయన 88వ జన్మదినం నాడు కొందరు పై వివాదాన్ని ఈయనతో ప్రస్తావించి, ఈసంగతి యొక్క పుట్టుపూర్వోత్తరాలను పైకితీశారు.

ఈ తత్వవేత్త అభిప్రాయాలు యుద్ధం విషయమై సందర్భానుసారంగా అనేక మార్పులకు లోనైనవి. 1937 లో జర్మనీ యుద్ధ సన్నాహాలు చేసేటప్పుడు ఆంగ్లేయులకు రస్సెల్ యిచ్చిన సలహా యిది: 'హిట్లర్ మూకను రానీయండి. యాత్రికులనుగా వారిని ఆహ్వానించండి. మైత్రితో వారియెడల ప్రవర్తించండి. ఆ వచ్చినవారు మన జీవనసరళిని గుర్తెరిగి, క్రమంగా నడుచుకోగలరు.' గాంధీజీ పోలండ్ యిత్యాది దేశాలకు శాంతియుత సత్యాగ్రహంద్వారా యెదటివారిని నిరోధించమన్నాడు. ఆస్థాయిని మించినది రస్సెల్ స్థాయి. కాని 1940 వచ్చేటప్పటికి రస్సెల్ తన అభిప్రాయంలో మార్పువచ్చిందని ప్రకటించాడు: 'యుద్ధం ఆరంభమైనది మొదలు, శాంతికవాదిగా వుండడం నాకు అసాధ్యమైపోయింది; కాని ఆసంగతి చెల్లడిస్తే దానివలనకలిగే జవాబ్దారీకి భయపడి పూరుకున్నాను. నేను యౌవనంలో వుంటే, అశాయాసంగా అవిధంగా చేసేవాడినేకాని పోరాటంలోకి యితరులను పురిగొల్పడం నాకు కష్టమనిపించింది. ఇక ఏమైనప్పటికీ నాఅభిప్రాయంమారిందని ప్రకటించకతప్పదు.'

1948 లో బెర్లిన్ తగాదా మొట్టమొదట పెద్దదియ్యేసరికి, ఆ నగరవాసులకు వైమానికంగా సప్లయిలను పాశ్చాత్యరాజ్యాలు అందించిన సమయంలో రస్సెల్ ఇట్లనెను: 'అటంబాంబును రష్యా సంపాదించకముందు మనం దానిమీద యుద్ధాన్ని ప్రకటించవలెను; కాకుంటే, రష్యాకరిపాలనలోకి మనం వెళ్ళడానికి సిద్ధంగావలెను. ఎందరు నియంతలవలెనే స్టాలిన్‌గాని, ఆయన తర్వాతివారుగాని నిర్దాక్షిణ్యులు కవగలరు. బ్రిటన్, వ. యూరప్, అమెరికా, కామన్వెల్త్ కలిసిన శక్తిని వారెరుగరు. యుద్ధంలో మనం జయించగలం. కాని అది యిప్పటిమాట. రేపు అటంబాంబు రష్యాకు దొరికినతర్వాత, అది ఒకరాగాన దొరికరాదు.'

ఆ తాత్వికుడింకా యిట్లనెను: 'అటంబాంబులతో యుద్ధమంటే మహాభయంకరమైనది. అన్ని యుద్ధాలను సమాప్తంచేసే యుద్ధమే వస్తుంది. ఎనప్పటికీ, లొంగిపోవడం కంటె ఏదైనా నయమే.'

1950 వచ్చింది. హైడ్రోజన్ బాంబు

—కొరవ 12-వ పేజీలో



# సప్పిన లక్ష్యసాధనకోసం జీవితాన్ని అంకితం జేసిన నిస్వార్థ ప్రజానాయకుడుఆచార్యరంగా

## —షష్టిపూర్తి మహోత్సవంలో పెద్దల అభినందనలు

నవంబరు 7 తేది విజయవాడ రాజకుమారి టాకీస్‌లో జరిగిన షష్టిపూర్తి మహోత్సవంలో స్వతంత్రపార్టీ నాయకులు రాజాజీ, మసానీ, రత్నస్వామి, కృష్ణదత్త పాలీవాల్ ప్రభృతులు నిస్వార్థ ప్రజానాయకుడు ఆచార్య రంగాను అభినందిస్తూ, వారి సేవాత్యాగాలు నేటితరంవారికి ఆదర్శప్రాయంగావాలని ఉద్ఘాటించారు.

రంగాజీ షష్టిపూర్తి మహోత్సవంలో రాష్ట్రవ్యాపితంగావున్న వేలాది వారి అనుచరులు, అభిమానులు, మిత్రులు పాల్గొన్నారు. సభకు శ్రీ లక్కరాజు సుబ్బారావు పంతులుగారు అధ్యక్షత వహించారు. మంగళతూర్య నాదాలతో, ప్రజల హర్షనినాదాలతో, వేదఘోషలతో, అభిమానుల పుష్పవర్షంతో యీ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆంధ్రలో ఏ మహానాయకునికీ జరుగని గౌరవం శ్రీ రంగాగారికి జరిగింది.

### రాజాజీ

శ్రీ రంగాగారిని ఆశీర్వదిస్తూ శ్రీ రాజాజీ యిలా అన్నారు—"శ్రీ రంగాకు యింతటి ప్రజాదరం కేవలం అదృష్టంవల్ల రాలేదు. యువకదశనుండి ప్రజాసేవాధ్యేయంతో నిర్విరామంగా పనిచేసినందువల్లనే ఆయనకు యీనాడు యింత సన్మానం జరుగుతున్నది. ఆచార్య రంగా, స్వార్థరహితుడైన ప్రజాసేవకుడు. తాను నమ్మిన లక్ష్యసాధనకోసం ఆయన జీవితాన్నే అంకితంచేశాడు. ఆయన మానవ భావనలను లెక్కచేయలేదు. పదవిగాని, ప్రతిఫలంగాని ఆశించలేదు. అదే ఆయనకు ఉక్కుకవచంవలె రక్షించినది. ఆ కవచాన్ని అధికార ప్రతినిధులు సైతం ఛేదించలేపోయారు. అందువల్లనే స్వతంత్రపార్టీ నాయకత్వం వారిని వరించింది. ...అయుధం లేకుండా నేను ప్రభుత్వంమీద యుద్ధం ప్రకటించాను. అప్పుడు రంగా అనే యీ ఆయుధం నాకు దొరికింది. ఇది అందరికి లభ్యమయ్యేదిగాదు. చాల విలువైనది. ఇది అర్జునుడు జమ్మివృక్షంమీద దాచిపెట్టిన ఆయుధంలాంటిది. దీనితో నేను శత్రుసంహారం చేయగలను. ఆచార్య రంగాకు, శ్రీమతి భారతీదేవికి నా ఆశీర్వాదములు" అన్నారు రాజాజీ.

### పార్టీలుమారినా, ఆశయాలు మారలేదు — మసానీ

స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ యం. ఆర్. మసానీ తన తరఫున స్వతంత్రపార్టీ నాయకులు శ్రీయుతులు కె. యం. మున్షీ, వి. పి. మీనన్, పాలీవాల్, ఏ.డి. ష్రాఫ్, మహారాష్ట్ర వైద్యాల తరఫున శ్రీ రంగా దంపతులకు రజత కర్పూరములు, పాత్రలు బహూకరించి, యిలా అన్నారు:-

—కొరవ 7-వ పేజీలో


అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్స్ నూతనోత్సాహనికి, మరులు గొలుపు పరిమళానికి




వేలాది సినీతారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్ టాల్క్ పౌడరు, డీలక్స్‌ను ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్సు

35, క్లైవ్స్ స్ట్రీట్,
వరకువాకం - మద్రాసు-7.

ప్రాతిపు:- రామా ఏజన్సీస్ - నెల్లూరు



